# గురుదక్షిణ

'శాండిల్య'

పూర్వం సీతానగరం అనే పట్నంలో ధీరశర్మ అనే పిల్లవాడుండేవాడు అతడికి సంగీతం అంటే చాలా ఇష్టం వచ్చీ రాని ధోరణిలో పాడుతూండేవాడు. ఎక్కడో డొక్కులాంటి వీణ నొకదానిని సంపాదించాడు ధీరశర్మ. దానిమీద సరళీస్వరాలు సాధన చేస్తూండేవాడు అతనికి శాస్త్రీయమైన సంగీతం నేర్చుకోవాలని అభిలాష ఉండేది కాని చెప్పేవారు ఎవరూ దొరకక వినికిడిగా వచ్చిన సరళీస్వరాలు ఆ వీణమీద వాయిస్తూ ఉండేవాడు.

అసలతని గ్రామం వికృష్టపురం. అయితే ఆ ఊళ్ళో జీవనోపాధికి, విద్యాభ్యాసానికి సౌకర్యంలేక సీతానగరం ప్రవేశించాడు అతడికి తల్లిదండ్రులు లేరు. ఏకాకి. ఒక్కడూ దిక్కు లేక, ఎవరూ చేరదీయువారు లేక ఈ నగరం వచ్చాడు కాని, ఈ నగరంలోనూ ఎవరూ ఇతనికి అండదండగా ఆదుకొనేవారు లేకపోయారు అందువల్ల సీతానగరపు ఉత్తరభాగాన, ఒక చిన్న కుటీరం నిర్మించుకొని, అందులో ఉంటూండేవాడు ధీరశర్మ ఇంటికెదురుగా బ్రహ్మాండమైన రావిచెట్టు ఒకటి ఉండేది. ఊరిచివర ఉన్న ఆ రావిచెట్టు వచ్చేపోయే బాటసారుల పాలిట కల్పవృక్షం లాగా ఉండేది. పగటిపూట ఆ చెట్టుక్రింద బాటసారులు విశ్రమించి వెళ్ళిపోతూండేవారు. ధీరశర్మ ఇల్లు చిన్నదైనా, ఈ రావిచెట్టు నీడ అతడికి చాల సహాయకారిగా ఉండేది. ఉదయం నగరంలో యాయవారం చేసుకొని, మధ్యాహ్నానికి ఇల్లు చేరేవాడు ధీరశర్మ. ఇంటికి రాగానే వంటచేసుకొని, భోజనంచేసి కాసేపు విశ్రమించేవాడు. రాత్రిపూట ఈ రావిచెట్టుక్రింద కూర్చొని, వీణ సాధనచేసేవాడు. ఇదీ అతడి దినచర్య. ఇక్కడా అతడికి సరియైన గురువు లభించలేదు. అందువల్ల గురువుగారి నన్వేషించటం మాని, పట్టుదలతో, స్వయంకృషి వల్లనే సంగీతాన్ని సాధించాలన్న నిర్ణయానికి వచ్చాడు విడవకుండా సాధన చేస్తూండేవాడు.

ఇలా ఉండగా ఒకరోజు రాత్రి అప్పుడే భోజనం ముగించుకొని వచ్చి కూర్చున్న ధీరశర్మకు-వీణ మీద మునుగు తీయగానే పిడుగులు పడుతున్నట్లు "ఆగు! ఆగు!" అన్న కంఠధ్వని వినిపించింది. వెంటనే ధీరశర్మ నలువైపులా పరికించాడు ఎవరూ కనిపించలేదు. చెట్టుపైకి దృష్టి ప్రసరించాడు. అక్కడా ఎవరూ కనిపించలేదు. కాని, మాటలు ఇలా వినిపించాయి:

"ధీరశర్మా! నీ వాద్యము వినలేక చస్తున్నాను. దయచేసి నేటినుండి ఇక్కడ వాయించటం మానెయ్యి బాబూ! నీకు చాలా పుణ్యముంటుంది లేదా నన్ను పొమ్మంటే నా దారిన నేను పోతాను," అని.

ధీరశర్మకు ముచ్చెమటలు పోసాయి మనిషి కనపడకుండా మాటలు వినిపిస్తున్నాయంటే— ఇది ఏ దయ్యమో, భూతమో అని చాలా భయపడ్డాడు కాని ప్రతినిత్యము తాను ఇక్కడ ఉండవలసినవాడు కనుక భయపడి లాభం లేదని మొండిధైర్యం తెచ్చుకొని, "ఎవరు నువ్వు?" అని ప్రశ్నించాడు.

ఆ గొంతు ఇలా చెప్పింది:

"ధీరశర్మా! నేను ఒక బ్రహ్మరాక్షసిని! ఎన్నిరోజులుగానో ఈ చెట్టుమీద కాలం గడుపుతున్నాను. ఇన్నిరోజులుగా నాకు ఎలాంటి ఇబ్బందిలేకుండా జరిగిపోతోంది. కాని, కొన్నిరోజులుగా నీ విచ్చటికి రావడం, ఈ చెట్టుకిందే సంగీత సాధన మొదలెట్టడం నాకు

---


కుతూ, తుదిశ్వాసాలు గడుపుతూన్న గంగరేఖపై తన పాదాన్నుంచాడు "భగవాన్" అంటూ కన్నుమూసింది గంగరేఖ, భగవంతుని కానున్నా, భక్తుని పాదానైనా తాకేనుగదా అన్న సంతృప్తితో! ★

చాలా కంటకంగా తయారయింది. నీవు మీటే ప్రతి మీటూ పీక కోస్తున్నంత బాధగా ఉంది. కర్ణ కఠోరమైన నీ వాయిద్యం వినలేకుండా ఉన్నాను. కనుక దయచేసి మానెయ్ బాబు! నీ కేదైనా ఉపకారం చేస్తాను." అని ఎంతో ఆప్యాయంగా చెప్పింది.

ధీరశర్మ అంతా విన్నాడు. ఏమయినా సరే నేను మానేది లేదన్నాడు. బ్రహ్మరాక్షసి, ఎంత చెప్పినా ధీరశర్మ వినడన్న నిశ్చయానికి వచ్చింది. తన మకాం రావిచెట్టు మీద నుంచి మార్చేసుకుంది. ధీరశర్మ ధైర్యంగా బ్రహ్మరాక్షసి నెదిరించి జయించినందుకు సంతోషిస్తూ కాలం ఆనందంగా వెళ్ళబుచ్చుతున్నాడు. రాత్రిపూట రావిచెట్టు క్రింద సంగీతంలో అవిరళ కృషి చేస్తున్నాడు. రోజులు గడుస్తున్నాయి.

* * *

ఇలా ఉండగా ధీరశర్మ రాను రాను, రోజులు కష్టంగా గడుస్తున్నట్లు బాధ కలిగింది. యాయవారంవల్ల ఏమీ లాభం కనిపించలేదు. తన సంగీత విద్య ఎందుకూ కొరగాకుండా తయారయింది. బ్రహ్మరాక్షసిని పారద్రోలానన్న ఆనందం ఒక్కటి తప్ప—అతడికి నిరుత్సాహం ఎక్కువ కాసాగింది. అంత మహానగరంలోనూ పిడికెడు



బియ్యం పెట్టేవారు ఎవరూ కనిపించడం లేదు. రాను రాను, "నిష్కృష్టపురానికి నగరం చెల్లెలయిందేమో," అని చింతింప సాగాడు ధీరశర్మ.

ఒకరోజున ఆ నగరపు రాకుమార్తెకు బ్రహ్మరాక్షసి పట్టిందనీ, ఎందరెందరో వచ్చి నయం చేయలేక వెళ్ళిపోతున్నారనీ, నయం చేసినవారిని రాజుగారు గొప్పగా సన్మానిస్తారనీ, ధీరశర్మ ఒక పుకారు విన్నాడు.

ఈ మాట వినగానే బ్రహ్మరాక్షసి జ్ఞాపకం వచ్చింది ధీరశర్మకు తాను వెడలగొట్టిన బ్రహ్మరాక్షసే అయి ఉంటుందని అనుకున్నాడు. తప్పక ఆ బ్రహ్మరాక్షసిని జయించగలనన్న ధైర్యం వచ్చిందతనికి. అప్పుడు అతని మనస్సు ఆనందంతో ఉరకలువేసింది. వెంటనే ఇంటికి వచ్చి, భోజనం చేసి, వీణ చంకన బెట్టి కోటకు బయలుదేరాడు.

కోట సింహద్వారం దగ్గర కాపలావాళ్లు—ధీరశర్మను, అతని వాలకాన్నీ చూసి--లోనికి పోనీయకుండా అడ్డగించారు. "నేను రాకుమారి గ్రహబాధ నయంచేస్తాను. నన్ను లోనికి పోనివ్వండి!" అని ఎంత బతిమాలినా ధీరశర్మను వాళ్లు లోనికి పోనియ్యలేదు. కాగా అతన్ని అవహేళన చేశారు. "నీ మొహం! నువ్వేం చేస్తావు పొమ్మని."

ఇంతలో అదృష్టవశాత్తూ సింహద్వారం సమీపానికి వచ్చిన మంత్రిగారు, కాపలావాళ్ళకూ, కుర్రాడికీ జరుగుతున్న వివాదం విన్నారు. ఆయన వాళ్ళకు ఆ కుర్రాణ్ణి వదిలిపెట్టమని ఆజ్ఞ ఇచ్చారు. ధీరశర్మ లోపల ప్రవేశించాడు. మంత్రిగారు చేతిలో వీణ, చురుకైన కండ్లు, ఏదో హడావుడీగావున్న ధీరశర్మను ఎగాదిగా చూచి, "ఎందుకొచ్చావు?" అని అడిగారు. "బ్రహ్మరాక్షసిని వదిలించటానికి వచ్చా"నని ధైర్యంగా చెప్పాడు ధీరశర్మ.

మంత్రిగారు ధీరశర్మవైపు సాలోచనగా చూసి, "అయితే నువ్వు నిజంగా నయం చేయగలవా?" అని అడిగారు. ధీరశర్మ వెంటనే "తప్పక చేస్తాను" అని వెనుకాడకుండా జవాబుచెప్పాడు.

"అలా చేయలేకపోతే, నీతల తీయిస్తాను. ఒప్పుకుంటావా?" అని కొంచెం బెదిరింపుగా అన్నారు మంత్రిగారు.

ధీరశర్మ కించిత్తయినా ధైర్యం కోల్పోక, తాను అనుదినం అనుభవించే కష్టాలన్నా తప్పుతాయనీ, నయం చేయలేకపోతే వారు విధించే మరణదండనవల్ల తనకు ఉపకారమే జరుగుతుందని, ఆలోచించి, "అలానే చేయండి," అని సమాధానం ఇచ్చాడు.

మంత్రిగారు అతని ధైర్య సాహసాలకు మెచ్చుకుని, వెంటనే అంతఃపురంలో ప్రవేశపెట్టారు. ధీరశర్మ లోపల ప్రవేశించి, రాకుమారిని చూశాడు. అక్కడ ఉన్నవాళ్ళందర్నీ బయటకు వెళ్లిపొమ్మన్నాడు. నేను తలుపు తీసేవరకు మీరెవరూ లోపలికి తొంగిచూడనైనా కూడదన్నాడు. గొప్ప మంత్రగాడిలా ఆర్భాటం చేశాడు. అలాగేనని అందరూ బయట్కు

వెళ్ళిపోయారు. ధీరశర్మ తలుపులన్నీ బిగించాడు. రాకుమారి దగ్గరకి వెళ్ళాడు. అదే బ్రహ్మరాక్షసి!!! ఆమె కేకలను విని గుర్తుపట్టాడు వెంటనే వీణ బయటకు తీశాడు.

"ఓరి దుర్మార్గుడా! నువ్వు ఇక్కడగూడా దాపురించావా? ఆ రావిచెట్టుమీద సుఖంగా ఉన్న నన్ను లేవగొట్టావు. ఇక్కడనాన్న సుఖపడదామని వచ్చాను. ఇక్కడికి తయారయ్యావా! నీచుడా!" అని ఆ భవనం దద్దరిల్లేలా తిట్టింది బ్రహ్మరాక్షసి.

"వీణ తీయమన్నావా? లేక ఇక్కడినుంచి వెళ్లిపోతావా? చెప్పు వెంటనే," అని ధీరశర్మ పళ్ళు పటపట కొరికాడు. పట్టరాని ఆవేశం ప్రదర్శించాడు. దెబ్బతో బ్రహ్మరాక్షసి లొంగిపోయింది.

"వద్దు! వద్దు! నేనే వెళ్ళిపోతాను; నీ కర్ణకఠోరమైన వాయిద్యం వినిపించకు," అని బ్రహ్మరాక్షసి రాకుమారిని వదిలి వెళ్ళిపోయింది.

బ్రహ్మరాక్షసి వదిలి వెళ్ళిపోగానే రాకుమారి నీరసంగా పడిపోయింది. వెంటనే ధీరశర్మ తలుపులు తెరిచి, ఉపచారాలు చెయ్యడానికి పరిచారికలను పిలిపించాడు. వాళ్ళు వచ్చి రాకుమారికి ఉపచారాలు చేస్తున్నారు. కొంతసేపటికి రాకుమారి తేరుకుంది. మామూలుగా మాట్లాడింది. అందరూ ఆశ్చర్యపోయారు కుర్రవాడి మంత్రశక్తికి! వెంటనే రాజుగారు, మంత్రిగారు ధీరశర్మను తెగపొగిడి, కోటివరహాలతో గొప్పగా గౌరవించి పంపించారు.

నాటినుండి ధీరశర్మ కోటీశ్వరుడైపోయాడు. చక్కని భవనం కొనుక్కుని అందులో ఉంటున్నాడు. తనకు అన్ని పనులూ చేయడానికి నౌకర్లను పెట్టుకొని హాయిగా కాలక్షేపం చేస్తున్నాడు. కాని సంగీత విద్యను సంపూర్ణంగా నేర్చుకోవాలన్న ఆశమాత్రం పోలేదతనికి. గురువుకోసం మళ్ళీ యత్నించాడు. ఎవరూ తటస్థపడలేదు అదే అతడికి పెద్ద విచారంగా తయారయింది. ధనం వెచ్చిద్దామన్నా దొరక్కపోతే ఏం చేస్తాడు, పాపం! నిరాశ చెందకుండా సరళీ స్వరాలనే సాగదీస్తున్నాడు.

అయితే అతడు వాయించే వాయిద్యాన్ని ఇంట్లోఉండే నౌకర్లు సయితం వినలేక చచ్చిపోతున్నారు. అసలు 'సరిగమ'లు తప్ప, రాని ధీరశర్మ వాయిద్యం— మీటు మీటినప్పుడల్లా ఏదో వికృతమైన ధ్వని బయల్దేరేది! అందువల్ల బాధపడేవాళ్లు నౌకర్లు! కాని, ఏం చేస్తారు? అతడు తమ యజమాని!- ఎదిరించడానికి శక్తిలేక, వినడానికి ఆసక్తి లేక నానాయాతనా పడేవాళ్ళు. అతడు మాత్రం తన ధీరత్వం వదలలేదు. నిత్యనూతనమైన సంగీతాన్ని సాధించాలన్న అతడి పట్టుదల, ధనం సంపాదించాక మరీ ఎక్కువ కాజొచ్చింది. వినికిడిగా నేర్చుకున్న కొన్ని స్వర వరుసలను వదలకుండా సాధన చేస్తున్నాడు. పట్టుదల హెచ్చి, సాధన చేస్తున్నకొలదీ, మెరుగులు దేరవలసిన అతడి వాయిద్యం వికృతరూపం దాల్చుతోంది'!!

అతడు తన గదిలో కూర్చుని, వీణ ముసుగు తీశాడంటే, ఆ భవనమంతా ఏదో పెద్ద భూకంపం వచ్చి పునాదులతోసహా కదిలిపోతున్నట్లు ప్రపంచమంతా గిర్రున తిరుగు


చర్మపు బాధలకన్నిటికి




"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసే, విషక్రిమి నాశినియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"




తయారీదార్లు

ది సౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.

బాలగేయం:

# మా వూరి ఏరు

మధురాంతకం రాజారాం

పేరొకటి వున్నదని నాకెరుక లేదు
నీరు కూడా నిరంతర ముండబోదు
పేరు, నీరును లేని ఏరైన నేమి!
మా యూరి కీయేరె గంగాభవాని!
చూడచక్కని ఏరు మావూరి ఏరు
ఏడాది కొకసారి ముచ్చటగ పారు!

తెల్లవారక ముందె చలిచెలమ చేరి
చల్లన్ని నీటితో తబిలె నాడించి
తలకెత్తుకొనివచ్చు అమ్మలక్కలను
తిలకించలేదేమొ కవిశిఖామణులు
తిలకించియుండిన ఈపాటి కెపుడో
తులలేని కావ్యమొక్కటి పుట్టియుండు.

ఏటి మధ్యను గలవు నల్లనల్లని గుండ్లు
ఏటి కిరువైపులా మొగలి పొదరిండ్లు
పొదరిండ్లలో దాగి మొగలి మొగ్గల్లు
మధుర సుగంధమ్ము దిక్కులకు చల్లు
పూల నాశించి మే మటకు చనరాదు
మొగలి చెట్లల్లోన మిన్నాగులుండు!

వాన బాగుగ కురిసి చెరువుల్లు నిండి
వరద వచ్చిన వేళ చూడాలి మీరు
ఉప్పొంగి మా ఏరు ప్రవహించుతుంది
ఉరవడితో మా ఏరు ప్రవహించుతుంది
హోరు హోరున రొదలు విను వీధి ముట్ట
హొయలుగా మా ఏరు ప్రవహించుతుంది.

ఎంత ఎర్రటి నీరు మా ఏటి నీరు!
ఎంతగా చేస్తుంది అది కారు బారు!
చూడవలెనే గాని చెప్పంగ లేను
మూణ్ణాళ్ల తిరణాలు మా ఏటి వరద!
ఆపైన, ఆ పొంగు ఏమౌనో గాని
ఆశ్చర్యముగ ఏరు యింకిపోతుంది!

ఇంకిపోయిన నేమి, మా ఏటిలోన
ఇసుక తిన్నెలు కనుల పండువై యుండు
దినకరుండస్తాద్రి క్రుంకేటి వేళ
తిన్నెల్లపై మేము కొలువు తీరెదము!
ఎవ్వరేమనుకొన్న మాకేమి కొఱత?
మా ఏరె మాకొక్క ఉద్యానవనము!

## ★ గురుదక్షిణ ★

తున్నట్లు అల్లకల్లోలంతో అవస్థపడి పోయేవాళ్లు నౌకర్లు. అదేమి వాయిద్యమో బోధపడేదిగాదు, వాళ్లకి! రానురాను నౌకర్లు ధీరశర్మను భూతంలా చూడసాగారు. ఇది గమనించిన ధీరశర్మ ఇంట్లో వాయించటం మానుకున్నాడు. తనకు అన్నివేళలా సేవ చేస్తున్న నౌకర్లకు కష్టం కలిగించడం భావ్యం కాదని తోచింది ధీరశర్మకు. కాని సాధనమాత్రం మానదల్చలేదు! అందువల్ల రాత్రివేళల మాత్రం 'రావిచెట్టు' క్రింద గడపడానికే నిశ్చయించుకున్నాడు ధీరశర్మ.

* * *

ఒకరోజు రాత్రి సుష్టుగా భోజనంచేసి, 'వీణ' చంకన బెట్టుకుని తిన్నగా రావిచెట్టు క్రిందకు వచ్చి కూర్చున్నాడు సాధన చేయడానికి ధీరశర్మ వీణ ముసుగు తీస్తున్నాడు. ఇంతలో పిడుగుపాటులా ఒక పెద్దకంఠం గర్జించింది ఇలా:

"ఒరే మూర్ఖుడా!! మళ్లీ తయారయ్యావా? నీకంత ధనం 'సంపాదించి పెట్టినా తృప్తికలగ లేదా? విశ్వాస ఘాతకుడా! ఛీ! ముం[illegible] క్షణించి," అని నిప్పులు కురిపించింది ధీరశర్మ ధైర్యం కోల్పోయాడు కోపానికి బదులు దుఃఖం వచ్చింది 'తానిక వీణ వాయించుకొని ఆనందించే అదృష్టం లేదా?' పెల్లుబికి వస్తున్న దుఃఖం ఆపుకొని రెండు చేతులూ పైకెత్తి బ్రహ్మ రాక్షసిని గద్గద కంఠంతో ఇలా ప్రార్థించాడు:

"నాకీ ప్రపంచంలో ధనంకంటె, ఈ వాద్యమే ఎక్కువైనది. నాకున్న ధనం పధ్నాలుగు తరాలు అనుభ

## మన దేశం

భారతదేశపు మొత్తం వ్యాపారపు విలువ 1954 లో రూ. 1,179 కోట్లనుండి 1955 లో రూ. 1,248 కోట్లకు పెరిగింది.

*　　*　　*

గృహ నిర్వహణశాస్త్రానికి ఏర్పడిన శిక్షణాలయాలలో 18 రాష్ట్రాలనుండి 400 మంది గ్రామసేవికలు ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

*　　*　　*

పోస్టాఫీసులలో సేవింగ్స్ బ్యాంక్ అక్కౌంట్లు 1951 లో 40,90,020 నుండి 1955 లో 53,84,147 వరకూ పెరిగాయి.

వించవచ్చు; కాని, ఈ విద్యను సాధించందే నాకు తృప్తి లేదు. నా ఇంట్లోనూ వాయించటం కుదరక, ఇక్కడ వీలులేక మానుకోలేను. గనుక నన్ను అనుగ్రహించి, వాయించుకోటానికి అనుమతించు మహాశయా!" అని అశ్రుపూరిత నయనాలతో, దీనాతిదీనంగా అర్థించాడు ధీరశర్మ.

బ్రహ్మరాక్షసి మనసు మంచులా కరిగిపోయింది. మృదుమధురమైన స్వరంతో ఇలా అంది.

నాయనా! ధీరశర్మా!! నీ విద్యాదీక్షకు ఎంతో ఆనందిస్తున్నాను. నీలాంటి శిష్యుని కోసం దేశాలు గాలించాను. కాని నాకు ఎక్కడా దొరకలేదు. నిరుత్సాహంతో ఈ రావిచెట్టు మీద రాత్రింబగళ్లు గడుపుతున్నాను. ఇప్పటికి నీవు తటస్థించావు; నేర్చుకో. నీకు నా విద్యంతా చెప్పి, కృతార్థుడనవుతాను. ఇన్నినాళ్ళుగా నిన్ను ఎన్ని విధాలుగా పరీక్షించాలో అన్నివిధాలా పరీక్షించాను. నా పరీక్షలో నీవు నెగ్గావు. నీకీ గాంధర్వ విద్య కరతలామలకమవుతుంది. శ్రద్ధతో అభ్యసించు," అని ఆనాటినించీ ధీరశర్మకు సంగీతం నేర్పడం మొదలు పెట్టింది బ్రహ్మరాక్షసి.

ధీరశర్మ అత్యుత్సాహంతో అనునిత్యమూ అభ్యసిస్తున్నాడు సంగీతాన్ని.

*　　*　　*

ఒకనాటి వెన్నెలరాత్రి ధీరశర్మ రావిచెట్టు క్రింద రాగాలాపన చేశాడు. చక్కని ఆ వెన్నెల రాత్రిలో ప్రశాంత గంభీరమైన ఆ ప్రకృతి వసంతకాలాన్ని జ్ఞాపకం చేసింది! వెయ్యి కోకిలలు గానం చేసినట్లు అనిపించింది. అతడి ప్రతి మాటూ ఎంతో లలితంగా వినిపించింది. ధీరశర్మ మైమరచి వాయిస్తున్నాడు. బ్రహ్మరాక్షసి—మకరకుండలములు ధరించి బ్రహ్మతేజస్సులో ధీరశర్మ ముందు నిలచింది. ఇది చూడనే లేదు ధీరశర్మ గానానందంలో మునిగిపోయి. నెమ్మదిగా బ్రహ్మరాక్షసే పిలిచింది. అమృతము నోలక బోస్తున్నట్లు మాట్లాడింది:

"నాయనా! నేనిక వెళుతున్నాను. నాకు విముక్తి కలిగింది. సాధించిన విద్యను సక్రమంగా వినియోగించుకో!" అని ఆప్యాయంగా చెప్పింది.

ధీరశర్మ దిగ్గున లేచాడు. సాష్టాంగపడ్డాడు "గురువర్యా! నాకు మీరు చేసిన మహోపకారానికి నా గురుదక్షిణ స్వీకరించరూ!" అని అతివినమ్రతతో అన్నాడు.

"వద్దు! నాయనా వద్దు!! నాకీ రూపం నీవల్లనే వచ్చింది మహోపకారం చేసింది. నీవు గాని నేను కాదు. అయినా అంతగా కోరుతున్నావు గనుక ఒక్కమాట చెబుతాను. నేను నావిద్యను ఎవరికీ చెప్పక, గర్వోన్మత్తనై చరించి, ఊర్ధ్వలోకంలోని పెద్దల నదిరించి, శాపవశాన ఇలా బ్రహ్మరాక్షసినై ఎంతో మనోవేదన ననుభవించాను. ఈనాటికి, నీకు చెప్పి-స్వస్వరూపం పొంద గలిగాను. కనుక నీ విద్యను నిరాపేక్షతో అందరికీ చెప్పు—అదే నాకు గురుదక్షిణ," అని అంతర్థానమైనాడు ఆ యక్షుడు. ★

PZY-37 TEL



Zam-Buk

జామ్-బక్

కండరముల బాధలను మరియు నొప్పులను త్వరలో నివారించును

మూలికా సంబంధ ఆయింట్‌మెంట్ అయినట్టి జామ్-బక్‌ను మీ కండరములోనికి ఇనుకునట్లు రుద్దుడు. ఇందలి అమోఘ ఔషధ తైలములు, అన్ని బాధలను, నొప్పులను మరియు చర్మ శిథిలమును నిర్మూలించివేయుట వల్ల మీరు బాధా విముక్తిని పొందెదరు. అద్భుతమైన తైలములతో గూడినట్టి జామ్-బక్ శీఘ్రముగా చొచ్చుకొనిపోవు చర్యనుగలిగి యున్నది. ఇది మీ కండరములను కోమలంగాను బలిష్ఠమైనవిగాను వుంచును.



చర్మమునకు జామ్-బక్ ప్రపంచంలోకల్లా అత్యుత్తమ ఆయింట్‌మెంట్

ఇంత శ్రాష్ఠ్య కీలితో కలవలెరని గ్యారంటీ చేయబడినది అన్ని మందుల షాపులందునూ దొరకును.

సోల్ ఏజెంట్లు దాదా & కంపెనీ,
86, నైనప్పనాయక్ వీథి, మద్రాసు-3